452) గుండక్రియ

ప॥ ధరలో నెద్భావం తద్భవ తనెగాన। హరిమయమే జగమంతాను॥

**************************************************************************************************



**************************************************************************************************

చ॥ మహి నెదిటివారందు మలినము దలచితే। తహతహ మనసే తా మలినము।
మహి నెదిటందు భావనము భావించిన। బహువిధముల దానూ భావనమే॥

చ॥ యెక్కడ నెదిటిపాపా లెంచి నిందించేటి। నిక్కపునాలుక తానే నిందితము।
వొక్కటై యెదుటిపుణ్యా లుగ్గడించి ఘన మంటే। దక్కినపుణ్యపుజిహ్వ తానూ ఘనమే॥

చ॥ సారె శ్రీవేంకటపతి సగుణము దలచిన। సారపుజీవుడు దాను సుగుణమే।
నేరుపుల నాతనినిర్గుణము దలచిన। తారతమ్యములులేనితానూ నిర్గుణమే॥